# పిచ్చిగీతలు

కొవ్వెపు శివశేఖర్

ఎంతకాలం

ఇంకెంతకాలం

తన కళ్ళు శాశ్వతంగా మూతపడి, యీ శ్వాస పూర్తిగా ఆగిపోవడానికి యింకెంత కాలం మిగిలుంది—? ఏమో!

కొన్ని రోజులు కావొచ్చు.... కొన్ని గంటలు కావొచ్చు.... కొన్ని నిమిషాలు కావొచ్చు.... కొన్ని సెకన్లే కావొచ్చు.... తన చావు ఏ సమయాన వస్తుందో తనకి తెలీదు.

తను చనిపోయాక తనకోసం ఏడ్చేవాళ్ళెవరున్నారు—?

ఎవరున్నారు—?

నా అనేవాళ్ళంతా ఏనాడో దూరమయిపోయారు. స్నేహితులంటూ వున్నా ఎవరూ తనకోసం ఏడవరు. ఏ ఒక్కరు ఒక్క కన్నీటి బొట్టు ఖర్చు చేయరు.

కానీ!

హేమంత....తన హేమంత.... తనకోసం కన్నీరు కార్చదా-? బాధ పడదా-? ఏమో-?

"మొన్న డాక్టర్ చెప్పాడు" మీరు తాగుడు మానేయాలి. లివర్ పూర్తిగా దెబ్బతినేసింది. మీరు యిలాగే విపరీతంగా తాగితే యింకెంతో కాలం బ్రతకరు"

ఆ మాటలకు తను భయపడిపోయి తాగుడు మానేస్తాడని అనుకున్నాడేమో పిచ్చి డాక్టర్. డాక్టర్‌కి తెలీదేమో తను ఏనాడో చనిపోయాడని, యింకా యీనాడు కొత్తగా చనిపోయేదంటూ ఏవుంది-?

ఎందుకో నవ్వాలనిపిస్తోంది.

కానీ ! నవ్వలేదు.

ఈ పెదవుల మీద నవ్వు ఏనాడో మాయమయిపోయింది.

ఎందుకో ఏడ్వాలనిపిస్తోంది.

కానీ! ఏడ్వలేదు.

ఈ కళ్ళలో కన్నీళ్ళు ఏనాడో యింకిపోయాయి.

గుండెల్లో బరువైన వేదన!

హృదయం భారంతో కృంగి పోతోంది.

ఆమెను తలుచుకోని క్షణమంటూలేదు.

ఆమెను తలుచుకున్న కొలదీ వేదన అధికమై, జీవితమే వేదాంతంగా మారి పోయింది.

హేమంత ఎప్పుడైనా తనని తలుచుకుందా-? అసలు ఆమెకు తను గుర్తున్నాడా-?

ఈ పవిత్ర దేశంలో ఆడది భర్తను తప్ప పరాయి మగాడ్ని తలుచుకున్నా, వాడి గురించి ఆలోచించినా ఆత్మవంచనతో అపవిత్రులయి పోరూ!

కనుక! హేమంత తన గురించి ఎన్నడూ ఆలోచించియుండి వుండదు.

మరి! ఆమె మీద తనికి ఎందుకిన్ని ఆలోచన్లు ?

రాత్రులు నిద్రరాక, చీకటినిండిన గదిలో వంటరిగా కూర్చుని బయట తరిగి పోతున్న వెన్నెల్ని చూస్తూ ఎందుకీనిట్టూర్పులు-?

మనసును మత్తులో ముంచి సుషుప్తిలోకి జారిపోవాలని తను చేసే ప్రయత్నాలేమిటి-?

అశాంతితో అల్లాడి పోతూ, కాల్చుకు తింటున్న కోర్కెల్ని తీర్చుకోడానికి పరాయి ఆడవాళ్ళ దగ్గర సుఖాన్ని కొనుక్కోవడమేమిటి-?

ఇవన్నీ ఎందుకు చేస్తున్నట్లు-? యింతగా తనెందుకు దిగజారిపోయాడు-?

చదువుకొనే రోజుల్లో భవిష్యత్తు మీద ఎన్నో బంగారు కలలు.... మరెన్నో తెలియని ఆశయాలు.

అప్పుడే – అనుకుంటా, కాలేజిలో హేమంతతో పరిచయం.

ఏనవర్సరీకి డ్రామా వేస్తున్నప్పుడు.... హీరోయిన్‌కోసం కాలేజి అంతా గాలించగా.... ప్రతి ఆడపిల్లను బ్రతిమిలాడగా.... ఎవరూ కనిపించకపోగా.... కనిపించినా ముందుకు రాకపోగా....నిరాశతో ఆడపాత్రవున్న డ్రామాని కాన్సిల్ చేసేసి, స్త్రీ పాత్రలేని డ్రామాకోసం ప్రిపేరవుతున్నప్పుడు .... సీనియర్ ఇంటర్ నుంచి హేమంత వచ్చి 'మీ డ్రామాలో నటిస్తా' ననడంతో మా మొహాలు వెలిగిపోయాయి.

హీరోని నేనే కనుక ఆమె హీరోయిన్—

సాయంత్రం రిహార్సల్స్‌కి వచ్చేది.

ఎంతబాగా డైలాగులు పలికేదని....ఎంత బాగా నటించేదని!

ఆమె డైలాగ్స్ చెప్తు నటిస్తుంటే తను ఏక్షన్ మానేసి ఆమెకేసి చూస్తుండి పోయేవాడు.

నన్ను చూసి మా డైరెక్టర్ గొల్లుమనేవాడు.

**ఒకనాటి వుదయం తెలిసిన వార్త, నన్ను పాతాళానికి పాతేసింది. రాత్రి బార్‌నుంచి వస్తూ, వస్తూ రక్తం కక్కుకొని దార్లోనే చనిపోయాడట ప్రకాశం నిత్యం నిషాతో నిండిన నా గుండె ఆ వార్తతో విషాదాన్ని నింపుకుంది. శవంగా మారిపోయిన ప్రకాశాన్ని చూడ్డానికెళ్ళాను.**




ఆమె అందం నన్ను ఆకర్షించి.... ఆమె మాటలు నన్ను కట్టిపడేశాయి. మనసు వశం తప్పి కనిపించని రోజు తన కాళ్ళు తనకి తెలీకుండానే ఆమె యింటి వేపు లాక్కుపోయేవి.

బహుశా! దాన్నే ప్రేమంటారేమో!

ప్రేమలో పడ్డాక మనసు పడే ఆరాటం కావాలనుకున్నది పొందాలనే తాపత్రయం ....

ఏమిటో ఆ స్పందన....మరేమిటో అనుభూతి.

డ్రామా ఆదేశాక అందరూ పొగుడ

తుంటే....తను ఆమెను ప్రశంసించాడు.

ఉత్తమ నటుడిగా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా షీల్డు తీసుకుంటుంటే యీ బహుమతి ఆమెకురాలేదని బాధపడి పోయాను.

ఆ రోజునే హేమంత తల్లిదండ్రులతో తనకి పరిచయమయింది. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని తరుచు ఆమెయింటికి వెళ్ళేవాడు.

తనకూడా ప్రకాశం వచ్చేవాడు.

ప్రకాశం!

ప్రకాశం యిప్పుడెక్కడున్నాడు—?

ఎక్కడున్నాడు—?

లేడు.

ప్రకాశం యిక లేడు.

ఈ భూమ్మీద తొందరగా ఋణం తీరిపోనట్లు చాలా చిన్న వయసులోనే భూమ్మీద బాడిదయి పోయాడు.

పెళ్ళి చేసుకున్న రెండేళ్లకే వాడ్ని తాగుడు....అవును విపరీతమైన తాగుడే వాడ్ని మ్రింగేసింది.

కానీ....ఆమె....వాడి భార్య.... వాడు తాళికట్టిన భార్య.... హేమంత.... హేమంత బ్రతుకేంకావాలి—?

ఆమె బ్రతుక్కొక అర్థం స్ఫురించక ముందే వాడు బ్రతుకు చాలించి వెళ్ళిపోయాడు.

అసలు ప్రకాశాన్ని ఆనాడు హేమంత యింటికి తీసుకెళ్ళకుండా వుండివుంటే.... వాళ్ళిదరికీ పరిచయము వుండేకీ కాదు.... పెళ్ళి జరిగేదీ కాదు.... అప్పుడు హేమంత, హేమంతలానే వుండిపోయేదేమో—!

ప్రకాశం—తనూ ఒకే రూమ్ లో వుండే వాళ్ళం.

తనకంటే మూడేళు, పెద్దనుకుంటా.... వాడికి అప్పటికే చదువయిపోగా వుద్యోగం చేస్తున్నాడు. వాడి వుద్యోగం ఖరీదైంది. చిన్న సైజు ఆఫీసర్ రాంక్.

ఎంతైనా వాడు వుద్యోగస్తుడు. సినిమాలకు, షికార్లకు, బార్లకు విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేసేసేవాడు.

వాడికి ఎంత చెప్తున్నా వినిపించుకొనేవాడు కాడు కదా. తను నోరెత్తితే నోట్లో బలవంతంగా విస్కీపోసేసేవాడు. ఆ కారణంగా వాడు నా కళ్ళ ఎదుటే తాగుతున్నా నోరెత్తే వాడ్నికాను.

హేమంత యింటికి వెళదాం అంటే చాలు, గంటసేపు ట్రిమ్‌గా తయారై వెంట వచ్చేవాడు.

రెండుమూడుసార్లు ఆమెను సినిమాకి ఆహ్వానించాడు.

ఆమె వచ్చేది.

వాడే టికెట్స్ తీసేవాడు.

సినిమాహాల్లో ఆమెకు అటు - యిటుగా వాడూ—నేను.

నాకు వళ్ళు మండుతున్నా ఏమి అనలేక పోయేవాడ్ని.



ఎందుకు?

అది సైన్సు క్లాసు.

మాస్టారు ప్రశ్నలు వేస్తున్నారు

"వర్షం నీరు చల్లగా వుంటుంది ఎందుకు?" అడిగారు బాబుని.

"వేడిగా వడితే బొబ్బలేక్కుతాయండి...." చెప్పాడు బాబు

—పి వి కృష్ణారావు (కడప)

ఆమె ప్రక్కన వాడు లేకుండావుంటే ఎంతబావుణ్ణు అని అనుకొనేవాడ్ని.

కాలేజీలో వుండగా ఆమెను ఏదో విధంగా పలకరిస్తూవుండేవాడ్ని.... ధైర్యంచేసి సినిమాకిగానీ, షికారుకుగానీ వెళదాం అని అనలేక పోయేవాడ్ని.

గుండెలోని మాట గొంతులో ఆగిపోయేది.

ప్రకాశం క్యారెక్టర్ గురించి పూర్తిగా వివరించాలంటే.... ఒక్క తాగుడేకాదు, అమ్మాయిల విషయంలో కూడా ఆరితేరిన వాడే.

ఒకసారి లాడ్జిలో బ్రోతల్‌తో వుండగా పోలీసులు పట్టుకున్నారు. దాంతో వాడికి బుద్ధొచ్చిందనుకున్నాను. తను అనుకున్నట్లే వాడు లాడ్జిలవెంట తిరగడం మానేశాడు.

కానీ నేను అనుకోనిది మాత్రం జరిగిపోయింది.

మతిపోయి రూమ్‌ముందు తెల్లార్లు జాగరణ చేశాను.

ఎప్పుడో తెల్లవారుఝామున వాడు తలుపు తీస్తే.... తెరుచుకున్న తలుపుల వెంబడి .... మల్లెల పరిమళం.... బ్రాందీవాసన ... సిగరెట్ల కంపు వెంటవెంటనే బయటకొచ్చాయి.

ఆ వెనకాలే.... ఎవరు....?

ఎవరు.... ఎవరామె....?

ఎవరో అందమైన అమ్మాయి... బ్రోతల్ అంతే!

ఆనాటినుంచి మారూమ్ లాడ్జిలా అయిపోయింది.




నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు.నరములబలహీనతధాతుబలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని-వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమనుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజనముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసంపూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధులకు.సెక్సుబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి-పొందినసెక్సుస్పెషలిస్ట్.

కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S.

మహంకాళీవీధి, సికింద్రాబాదు.

సంప్రదించువేళలు:ఉదయం8నుండి12వరకు,మరియుపగలు3నుండి రాత్రి7వరకు.ఆదివారంఉదయం8నుండి12వరకు.

సలహాఫీజు:రూ॥10లు.మందులచార్జీలుప్రత్యేకం.

ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణంహోటల్ఊటీ.

డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.

B P RAJU



## బెటర్ హాఫ్

కుక్కింగ్ — దడదడ.
సజెషన్ — కస్‌బుస్
పొజిషన్ — రుసరుస
ఫేషన్ — బుసబుస
పుడ్డింగ్ — హూః హూః
బెడ్డింగ్ — ఎడెం, తెడెం.
ఆరూ ఆరే!
ఇదే నండోయ్ బెటర్ హాఫ్.

—వన్ (హైదరాబాదు)

అదొక పరమ అసహ్యంగా పందులు దొర్లాడే మురికి గుంటగా మారూమ్ (బోతల్స్) నిలయమయిపోయింది.

ఈ విషయంలో ప్రకాశంగాడ్ని తిట్టిన తిట్టు తిట్టకుండా వరసపెట్టి తిట్టిపడేశాను.

ఫలితంగా—

ఆ రూమ్‌లోంచి నేను బయటకు గెంటబడ్డాను.

ఈ మగ వెధవలు, వయసు రాగానే ఎందుకిలా దిగజారిపోతారో అర్థం కాదు. పైకి అందరూ పవిత్రులే. పెళ్ళాం మొహం తప్ప పరాయి ఆడదాని మొహం తెలియని ఏకపత్ని వ్రత పురుషులు, యీ మగపురుగులు.

ఫైనలియర్ పరీక్షలు వ్రాసేశాక, హేమంతతో మాట్లాడాను.

"నేను వెళ్ళిపోతున్నాను హేమంతా."

"ఎక్కడికి?"

"మా వూరు"

"ఏం యికచదవ్వా?"

"లేదు"

"తరువాత వుద్యోగ ప్రయత్నమా"

నేను నవ్వేశాను "నేను వెళ్ళిపోతున్నందుకు నీకు బాధగా లేదూ?"

"ఎందుకుంటుంది ఎప్పటికైనా విడిపోవలసిన వాళ్ళమేకదా"

నిన్ను వదిలి వెళ్ళాలంటే ఏమిటో బాధగా వుంది"

ఆమె కిలకిలా నవ్వేసింది "మనిద్దర్ని ఏదోబంధం కట్టిపడేసినట్లు మాట్లాడుతున్నావ్"

"నిజంగా మనమధ్య ఏ బంధమూ లేదంటావా"

"ఎందుకు లేదు వుంది"

"ఏమిటది?"

"స్నేహం"

"అంతకు మించి యింకేం లేదంటావా?"

"ఇంకేం వుంటుంది?"

హేమంతా! మనం స్నేహితులమే కావచ్చు కానీ నిన్ను .... నిన్ను... ఏమిటో చెప్పలేకపోతున్నాను"

"ఇంత పిరికివాడివి నాతో ఎలా స్నేహం చేశావ్?"

"ప్రేమికులు పిరికివాళ్ళే హేమంతా"

"అంటే ..."

"నిన్ను ప్రేమిస్తున్నాను...."

"చాలా పొరపాటు చేశావ్"

"ఎందుకని"

"నిన్ను ప్రేమించే వూహ నాకు లేదు కనుక.

"హేమంతా ..." గుండెల్ని ఎవరో గండ్రగొడలితో నరుకుతున్నారు. ఆమె తన అభిప్రాయాన్ని యింత తేలిగ్గా ఎలా చెప్పగలిగింది. చిన్న చిన్న మాటలతో చిత్రవధ చేసి పారేసింది.

"బాధ పడుతున్నావా?" ఆమె ప్రశ్న.

"లేదు"

"కళ్ళలో నీళ్ళేమిటి?"

తుడుచుకున్నాను.

"మరో విషయం చెప్పనా"

నేనూ— ప్రకాశంగారు త్వరలోనే పెళ్ళి చేసుకోబోతున్నాం"

"ప్రకాశాన్నా..." కళ్ళముందు ఏవో భయంకరమైన దృశ్యాలు కదిలిపోతున్నాయి. వూహించని నిజాలు వెలికి వచ్చి వెక్కిరిస్తున్నాయి. చాలాసేపు తేరుకోలేక పోయాను. తేరుకొని అన్నాను "ప్రకాశం నువ్వనుకున్నంత మంచివాడుకాడు"

"అతను నీ దృష్టిలో యిప్పుడు విలన్ కదూ?"

"ఇది డ్రామా కాదు... అతనిగురించి నాకు బాగా తెలుసు"

"ఏమిటి తెలుసు—?"


"చెప్తాను .... అంతా విన్నాక కూడా నువ్వు వాడ్ని పెళ్ళి చేసుకోదలిస్తే నీలాంత మూర్ఖురాలు మరొకరుండరు"

"ముందు విషయం చెప్పు"




నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తి పొందండి
[illegible]

డా. డి. మార్కండేయులు ఆయుర్వేదభిషక్



నరముల బలహీనత, గుప్త రోగములకు
ఉత్తమ చికిత్స:
పెండ్లి ముందు, పెండ్లి తర్వాత
సంప్రదించండి:

(Govt. Regd.)
Dr. Z. H. ROY
Dr. K. Kesava Rao
(Govt. Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్
సంధ్య టాకీస్ ఎదుట
హైద్రాబాద్ - 500020.
కృష్ణాటాకీసువద్ద, కడప - 1



ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు.
★ఫుల్‌వాయిల్, హాఫ్ వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు_వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట..........విజయవాడ - 2.


"ప్రకాశం విపరీతంగా తాగుతాడు వాడొక తాగుబోతు. రోజుకొక ఆడదానికోసం ప్రాకులాడతాడు – వాడొక వ్యభిచారి. క్లబ్బులో పేకాడుతాడు—వాడొక జూదరి...."

"ఇక చాలు ప్రకాశం ఎంతచెడ్డవాడోతెలిసిపోయింది"

"ఇప్పుడు చెప్పు వాడ్ని పెళ్ళి చేసుకుంటావా?"

ఆమె నా కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అంది" నేను నిజంగా మూర్ఖురాల్నే".

నా మెదడులో నరాలు తెగిపోయాయి.

అటు తరువాత కొన్ని రోజులకు, హేమంతా – ప్రకాశంల పెళ్ళి తెలుపుతూ వెడ్డింగ్ కార్డు అందింది.

ఆ రోజంతా పిచ్చివాడిలా తిరిగేశాను.

జీవితంలో మొదటిసారిగా తాగాలనిపించింది. తాగేశాను.

ఆమె పెళ్ళిరోజు మరీ పిచ్చెక్కిపోయింది.

ఆడవాళ్ళమీద ఒక్కసారిగా కసి ఏర్పడిపోయింది.

జీవితంలో మొదటిసారిగా ఆడదాన్ని అనుభవించాలనిపించింది. అనుభవించేశాను.

పెళ్ళికి మాత్రం వెళ్ళలేదు. వెళితే ఆ పెళ్ళి పందిట్లో ఆత్మహత్య చేసుకొనే వాడ్నేమో!

అప్పట్నించి తన జీవిత గమనమే మారిపోయింది.

బ్రతుకులో నిరాశ.... జీవితంమీద నిర్లక్ష్యం పెరిగిపోయి– అశాంతి పేరుకుపోయి– లేని అలవాట్లకు బానిస నయిపోయాను.



## స్పీడు

"మంత్రిగారు సభలో ఉపన్యాసం దంచేస్తున్నారు.

దేశం అభివృద్ధి చెందాలంటే మార్పు అవసరం. మార్పు ఎంత స్పీడుగా వుంటే అభివృద్ధి అంత ఎక్కువవుతుందన్న మాట. ఇంకా మనం అభివృద్ధి సాధించాలంటే........

"మీరు పార్టీలు మార్చినంత స్పీడు దేశం అందుకోవాలి........" చెప్పారు సభలో.

—సి. హెచ్. వెంకటేశ్వర్లు (పాల్వంచ)

ఈ రెండేళ్ళలో అనేకమైన మార్పులు జరిగిపోయాయి.

నేను చదువుకున్న వూళ్ళోనే నాకు వుద్యోగం రావడం (అంటే హేమంత వుంటున్నవూరు) ఆ వూళ్ళోనే స్థిరపడి పోవడం జరిగిపోయింది.

ప్రకాశం చాలా సార్లు బార్‌లో.... బ్రోతల్ హౌసుల్లో కనిపించేవాడు– నేను పలకరించేవాడిని కాను.

హేమంతను చూసి చాలా కాలమయిపోయినట్లయింది. ఆమెను చూడాలనిపించినా, ఆయింటి ఛాయలకు వెళ్ళలేకపోయేవాడ్ని.

ఒకనాటి వుదయం తెలిసిన వార్త. నన్ను పాతాళానికి పాతేసింది. రాత్రి బార్ నుంచి వస్తూ, వస్తూ రక్తం కక్కుకొని దార్లోనే చనిపోయాడట ప్రకాశం.

నిత్యం విషాతో నిండిన నాగుండె ఆ వార్తతో విషాదాన్ని నింపుకుంది.

శవంగా మారిపోయిన ప్రకాశాన్ని చూడ్డాని కెళ్ళాను.

హేమంత వాడి శవంమీద పడి భోరున ఏడ్చేస్తోంది.

తనకీ ఏడుపొచ్చేసింది.

ఏడ్చేశాను.

ప్రకాశం బూడిదయిపోగా– ఆమె పుట్టింటి కొచ్చేసింది.

ఎవరు ఎప్పుడు ఎక్కడ రాలిపోతారో.... చివరికి ఏమయిపోతారో ఎవరికి తెలుసు


బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద వ్రాయబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు.................
విలాసము:.................
................PIN.................


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
-రాయపేట, మద్రాసు-14-
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్



## లెక్కలు

లెక్కల మాస్టారు స్నేహితుడు సుబ్బారావుతో ఇలా అన్నారు.

"మా మొదటి అబ్బాయి రెండో ఆట సినిమాకెళ్ళి మూడు గంటలకొస్తే వళ్ళు మండి నాలుగు తన్నాను. వాడు అయిదింటి దాకా అరుస్తూనే వుంటే మా ఏడో అమ్మాయి ఎనిమిది గంటలవరకూ వూరుకోబెట్టడానికి ప్రయత్నిస్తూనేవుంది.. ఇహ తొమ్మిదిపాళ్ళు వంటవదని నిశ్చయించుకుని పదింటికి స్కూలుకు పోయా........" అన్నాడు.

—"మందుడు" (అమలాపురం)

పెంచుకున్న అనురాగాల్ని— కట్టుకున్న అనుబంధాల్ని త్రుంచేసుకొని ఎక్కడో అనంతంలో కలిసిపోయి, కనిపించకుండా పోతూవుంటారు.

అసలు దేవుడికి మనసు లేదు.

తనకు లేని మనసును యీ మనుషుల్లో పొదిగి— వాడు దూరంగా వదిగి, మనసున్న మనుషుల ప్రవర్తననుచూసి ఆనందిస్తుంటాడు. దేవుడ్ని షూట్ చేసి పారేస్తేగాని మనుషులకు మనసుండ కుండా పోతుంది.

అప్పుడే ప్రకాశం చనిపోయి ఏడాదవుతోంది.

హేమంతలో ఏ మాత్రం మార్పు రాలేదు.

ప్రకాశాన్ని మరచిపోలేక, ఎప్పుడూ ఏడుస్తూ.... ఏమిటో ఆమె చుట్టూ అంధకారం, మొహంలో నిర్వికారం.

ఎన్నోసార్లు ఆమెను, అతని జ్ఞాపకాల నుంచి దూరంగా తీసుకుపోవడానికి ప్రయత్నించాడుతను. ముందు ఆమె నవ్వుతూ మాట్లాడినా, లోలోపల కుమిలిపోయేది.

అంధకారమైన ఆమె జీవితంలో తిరిగి ఆశాజ్యోతిని వెలిగించాలనే తన ఆశయంతో ఆమె ఏకీభవిస్తే.... అంతకన్నా యీ జీవితంలో తనకి కావలసిందేముంది—?


ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

పైవారమే సంక్రాంతి

వనితల ప్రత్యేక సంచిక !

కొన్ని ఆకర్షణలు !

★ తల్లులూ ! పిల్లల్ని సరిగా పెంచండి.
—చిల్లర భవానీదేవి

★ గొడ్రాలితనం స్త్రీకి శాపమా ?
—జి. సరళకుమారి

★ కార్టూన్‌లలో స్త్రీల చిత్రీకరణ
—ఎన్. రమాదేవి

★ లాంప్ గ్లాస్ ఫ్లవర్ వేజ్ తయారీ.
—వి. రమాదేవి

★ వితంతు వేషధారణ నిర్బంధమా ?
—కవుటూరి విమల

★ కన్నె తులసెమ్మ నోము
—ఎస్. ఎల్. శారదామణి

★ పెళ్ళిచూపులా ? కల్యాణ రీతులా ?
—అడిదము ఉషాకుమారి

★ ఆస్తి హక్కు మగాడికేనా ?
—కె. జానకి

★ సినిమాలలో స్త్రీ పాత్రలు....
—చంద్రా రవీంద్రన్

★ సంక్రాంతి ముగ్గులు
—ఎస్. జ్ఞానేశ్వరి

★ తీరిక సమయాలలో కుట్టుపని—డిజైన్‌లు.

★ భార్యను ఎన్నికచేసుకొనేదెలా ?
—శ్రీమతి అరుణ

★ పండుగలు—వంటలు
—ఎ. రేవతి

★ పెళ్ళి అవసరం ఆడపిల్లకేనా ?
—సూరంపూడి సుధ

★ 81 జయదేవ్—ఎల్యూనారాయణరావ్ కార్టూన్ కథ

★ ఇంకా కార్టూన్‌లు, జోకులు, ముగ్గులు, ఎన్నో ఆకర్షణలు.

ఎక్కువ పేజీలు వెల: 1-50 పై

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరొచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును కోరినవారికి దరలపట్టీ పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్స్
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్‌వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

మీకు బేబి/బాబు కావాలా



స్త్రీ సంజీవి నెం.2
సంతాననిధి

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో, నిరాశచెందిన సోదరీమణులు అనేకులు మాసలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ–పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మహిళా కుటీరం

రామాలయంవీధి. తెనాలి–2
2వలైను కేదారేశ్వర పేట, విజయవాడ-3.


ఆమె అంగీకరిస్తే–

ఈ అలవాట్లనుంచి తను తప్పుకుంటాడు.

ఆమె సమ్మతిస్తుందా–?

ఏమో !

అడిగిచూడాలి.

ఆమె మాత్రం ఎంతకాలమని ఒంటరిగా వుంటుంది. ఎదుట ఎంతో జీవితాన్ని వుంచుకొని ఎందుకలా కుమిలిపోతుంది ?

వద్దు, ఆమె కన్నీరు కార్చకూడదు.

ఆమెను అడిగేయాలి.

ఆనాడు ఆమె తిరస్కరించినా యీనాడు కాదనలేదనే నా నమ్మకం. ఎన్నో విధాలుగా ఆలోచించి– ఆమెను ఏకాంతంగా కలుసుకోగలిగాను.

"హేమంతా.... ఎంతకాలమని యిలా ఒంటరిగా వుంటావ్"

"జీవితాంతం."

"మళ్ళీ పెళ్ళి చేసుకోలేవా"

"ఆ ఆలోచనే నాకు లేదు".

"బాగా ఆలోచించు"

"అయినా నన్ను పెళ్ళిచేసుకొనే వాడంటూ ఎవడున్నాడు"

"ఎందుకుండరు వుంటారు"

"ఏమో"

"హేమంతా.... నాకు అవకాశం యివ్వలేవా ?"

"దేనికి"

"పెళ్ళికి"

"ఎందుకు ?"

"ఎందుకేమిటి నిన్ను పెళ్ళి చేసుకుంటాను నేను"

"పెళ్ళా...... మనిద్దరికీ."

"ఏ ఎందుకలా ఆశ్చర్యపోతావు"

"క్షమించు.... జీవితంలో నేను మళ్ళీ పెళ్ళి చేసుకోదలిస్తే.... నిన్ను మాత్రం పెళ్ళి చేసుకోలేను"



**కోర్సు**

మహేష్ మతిమరుపు డాక్టరు.

ఓరోజు వాళ్ళ అబ్బాయి మధు గురించి మాస్టార్ని అడిగాడాయన.

"మావాడి చదువెలా వుందండి ?"

"ఈమధ్యే దార్లో పడుతున్నాడండి" చెప్పాడు మాస్టారు.

"ఆ సంగతి ఇప్పుడా చెప్పడం ; ఇది వరకే చెబితే నెర్వస్‌వీక్‌నెస్‌కు ఓ కోర్సు ఇంజక్షన్‌లు, ఇచ్చేసేవాడ్నిగా !" అన్నాడు, డా. మహేష్,

–"మందుడు" (అమలాపురం)

"ఎందుకని"

"నువ్వు విపరీతంగా తాగుతావు– నువ్వొక తాగుబోతువి. రోజు కొక ఆడదాని కోసం ప్రాకులాడతావు– నువ్వొక వ్యభిచారివి. క్లబ్బుల్లో పేకాడుతావు– నువ్వొక జూదరివి... యివి చాలనుకుంటాను నువ్వెంత చెడ్డవాడవో తెలియడానికి"

నేను షాక్ తిన్నట్లు చూస్తుండిపోయాను. ఆనాడు అవే మాటలు ప్రకాశం గురించి చెప్పాను.... అవే మాటలు యీనాడు తన జీవితంలో నిజమయ్యాయని ఆమె చెప్పేంత వరకూ గ్రహించలేకపోయాను.

ఆమె నా కళ్ళలోకి సూటిగా చూస్తూ అంది" నేను మరోసారి మూర్ఖురాల్ని కాలేను..... ప్లీజ్ వెళ్ళిపో..... నాలో ఏవో ఆశలు రేపాలని ప్రయత్నించకు వెళ్ళిపో...." ఆమె వెక్కి వెక్కి ఏడ్చేస్తోంది.

ఎంత కాలం ?

ఇంకెంత కాలం ?

నా కళ్ళు శాశ్వతంగా మూతపడి, యీ శ్వాస పూర్తిగా ఆగిపోవడానికి యింకెంత కాలం మిగిలుంది–?

ఈ క్షణాన్నే చనిపోతే ఎంత బావుణ్ను. *